RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం, 11, ఆగస్టు, 2026

# ఏరియా వర్క్ షాప్‌లో ఐఎన్టియుసి ఫిట్ కార్యదర్శి సత్తార్ పాషా జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి (తెలంగాణ వాణి)**
కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి ఎం.డి సత్తార్ పాషా జన్మదిన వేడుకలను సోమవారం ఐఎన్టియుసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. వర్క్ షాప్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నాయకులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎలక్ట్రికల్, పంపు సెక్షన్లలో ఉద్యోగులు, అప్రెంటిస్‌లతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఉద్యోగులందరికీ టీ, టిఫిన్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ సత్తార్ పాషా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటారని, నీతి నిజాయితీతో సేవలు అందిస్తారని కొనియాడారు. ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు బి.శంకర్, టి.అనిల్, బ్రాంచ్ కార్యదర్శి మెంగని అశోక్, సూపర్వైజర్లు, ఇంచార్జిలు, ఉద్యోగులు, ట్రేడ్ అప్రెంటిస్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా పుంజాల జయశంకర్ జయంతి

**- నివాళులర్పించిన మున్నూరు కాపు నేతలు**




**కొత్తగూడెం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ పుంజాల జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెంలోని సంఘం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ బీసీల అభ్యున్నతి కోసం జయశంకర్ చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు బీసీలంతా ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావి రాంబాబు, భీమా శ్రీవల్లి శ్రీధర్, సంఘం బాధ్యులు లింగాల గోపాలకృష్ణ, బండారి రుక్మాంగాధర్, బండి విజయభాస్కర్, జోగం తారక్, కందుకూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బొగ్గు పెన్షనర్ల పెన్షన్లలో జాప్యం నివారించాలి

**నిర్ణీత తేదీకి పెన్షన్ జమ అయ్యేలా వ్యవస్థను మెరుగుపర్చాలి**

**కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి బిఎంఎస్ అనుబంధ కోల్ పెన్షనర్స్ ఫెడరేషన్ వినతి**



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**
బొగ్గు పరిశ్రమ పెన్షనర్ల పెన్షన్ల చెల్లింపుల్లో జాప్యం అనే తీవ్రమైన సమస్యను తక్షణమే పరిష్కరించాలని బి ఎం ఎస్ అనుబంధ కోల్ పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధి బృందం విజ్ఞప్తి చేయడం జరిగింది. సోమవారం ఈ మేరకు ఆల్ ఇండియా కూల్ పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధి బృందం కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే బొగ్గు పెన్షనర్ల ఎదుర్కొంటున్న వివిధ తీవ్రమైన సమస్యలకు సంబంధించి ఫెడరేషన్ నాయకులు వివరించారు. ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు పులి రాజా రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్ రాజమ్ బల్లేవార్, కార్యాధ్యక్షులు ఆర్.ఎస్. సింగ్ నేతృత్వంలో జరిగిన ఫెడరేషన్ సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానాల కాపీని కేంద్ర మంత్రికి అందజేశారు. ప్రతినిధి బృందం ప్రత్యేకంగా బొగ్గు పెన్షనర్ల పెన్షన్ల చెల్లింపులో జరుగుతున్న జాప్యం అనే తీవ్రమైన సమస్యను మంత్రి దృష్టికి తీసుకువచ్చింది. పెన్షన్ సమయానికి జమ కాకపోవడం వల్ల వేలాది మంది పదవీ విరమణ పొందిన బొగ్గు కార్మికులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వివరించారు. పెన్షన్ చెల్లింపు వ్యవస్థలో మెరుగుదలలు చేసి ప్రతి నెలా నిర్ణీత సమయానికి పెన్షన్ జమ అయ్యేలా చూడాలని ఫెడరేషన్ డిమాండ్ చేసింది. అంతేకాకుండా సమావేశంలో ఆమోదించిన వివిధ ముఖ్యమైన తీర్మానాలు, బొగ్గు పెన్షనర్ల యొక్క ఇతర పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం మంత్రి అవసరమైన జోక్యం చేసుకొని తక్షణమే చర్యను తీసుకోవాలని కోరింది. కాగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పెన్షనర్స్ ఫెడరేషన్ ప్రతినిధి బృందం వివరించిన సమస్యలు, డిమాండ్లను సీరియస్‌గా విని, సంబంధిత విషయాలపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఫెడరేషన్ నాయకులు తెలిపారు.

# కిసాన్‌నగర్ ఘర్షణ కేసులో ఏడుగురు అరెస్ట్

**29వ డివిజన్ కార్పొరేటర్ సహా నిందితులు రిమాండ్‌కు**

**కరీంనగర్, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కిసాన్‌నగర్‌లో జరిగిన ఘర్షణ ఘటనకు సంబంధించి ఏడుగురిని పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో 29వ డివిజన్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ కూడా ఉన్నట్లు డీసీపీ వెంకట రమణ తెలిపారు. ఈ నెల 9న రాత్రి సుమారు 10.30 గంటలకు కిసాన్‌నగర్‌లోని వేపచెట్ల గ్రౌండ్ వద్ద ఘర్షణ జరిగినట్లు పోలీసులు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు టౌన్ పోలీస్‌స్టేషన్‌లో నంబర్ 274/2026 నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ కేసులో సెక్షన్లు 191(2), 191(3), 109(1) ఆర్/డబ్ల్యూ 190తో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టంలోని పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కేసులో సోమిడి వేణు ప్రసాద్, కుడిది నాగేందర్, పంతంగి మధు, నెరెళ్ల నాగరాజు, శ్రీరామోజు భానుచందర్, సంగం వేణు, పంతంగి శశిధర్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. దర్యాప్తు అనంతరం నిందితులను కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ పేర్కొన్నారు. కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను సహించబోమని, చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ వెంకట రమణ స్పష్టం చేశారు.

# కారం వ్యాపారిపై విజిలెన్స్ నిఘా?

**తన బ్రాండ్ ఉత్పత్తులు కొనుగోలు చేయనివారిని ముప్పు తిప్పలు పెడుతున్నట్టు ఆరోపణలు**

**ఫుడ్ శాఖలో షాడో హవా కథనం పట్ల విస్తృత చర్చ**

**బడా వ్యాపారి ఆగడాలకు చెక్ పెట్టాలంటున్న చిరు వ్యాపారులు**



'షాడో' చుట్టే లైసెన్సుల వ్యవహారం?
కొత్తగూడెం జిల్లాకు సంబంధించి ఆహార భద్రత శాఖ వ్యవహారాల్లో ఓ వ్యక్తి అనధికారికంగా కీలక పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సదరు వ్యక్తి స్వయంగా పసుపు, కారం, కుంకుమ తదితర వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, అయినప్పటికీ శాఖకు సంబంధించిన లైసెన్సుల వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వ్యాపార వర్గాల్లో వినిపిస్తున్నాయి. చిన్న హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫుడ్ వ్యాపారాలు నిర్వహించే వారు లైసెన్సుల కోసం అధికారులను సంప్రదించాల్సి ఉండగా.. ముందుగా సదరు 'షాడో' వ్యక్తిని కలవాల్సిన పరిస్థితి ఏర్పడిందని కొందరు వ్యాపారులు వాపోతున్నారు.
మామూళ్ల వసూళ్ల ఆరోపణలు
ఆహార భద్రత శాఖ లైసెన్సుల జారీ, తనిఖీల పేరుతో మామూళ్ల వసూళ్లు జరుగుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం లైసెన్సులు జారీ చేయాల్సి ఉండగా.. మధ్యవర్తుల ప్రమేయం పెరగడంపై వ్యాపారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
అధికారుల స్పందన ఏదీ?
జిల్లాలో ఆహార భద్రత శాఖకు సంబంధించిన వ్యవహారాల్లో అనధికార వ్యక్తుల జోక్యం ఉంటే దానిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వ్యాపారులు కోరుతున్నారు. అలాగే లైసెన్సుల జారీ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని, కల్తీ ఆహార పదార్థాల విక్రయాలపై కఠినంగా నిఘా పెట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 'షాడో' వ్యవహారంపై ఆహార భద్రత శాఖ అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.
epaper.telanganavanidaily.com
09 Aug 2026 - Page 1

**కొత్తగూడెం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**
జిల్లాలో కారం తదితర ఆహార పదార్థాల వ్యాపారం నిర్వహిస్తున్న ఓ వ్యక్తి ఫుడ్ శాఖలో షాడో అధికారి అవతారం ఎత్తి అక్రమ సంపాదనే ధ్యేయంగా చిరు వ్యాపారులపై పెత్తనం చేస్తున్న నేపథ్యంలో తెలంగాణ వాణి పత్రికలో ఫుడ్ శాఖలో షాడో హవా? పేరిట వచ్చిన కథనం తీవ్ర చర్చకు తెర లేపింది. ఈ వార్త సోషల్ మీడియాలో వైరల్ అయిన నేపథ్యంలో దీనిపై విజిలెన్స్ అధికారులు నిఘా పెట్టారనే ప్రచారం వ్యాపార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఆహార భద్రత శాఖకు సంబంధించిన వ్యవహారాల్లో సదరు వ్యక్తి జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు గత కొంతకాలంగా వినిపిస్తున్న నేపథ్యంలో విజిలెన్స్ అధికారుల నిఘా అంశం ప్రాధాన్యం సంతరించుకుంది. లైసెన్సులు, తనిఖీలు, ఇతర శాఖాపరమైన వ్యవహారాల్లో అనధికారిక జోక్యం, వసూళ్లకు సంబంధించిన ఆరోపణలపై అధికారులు వివరాలు సేకరిస్తున్నారనే సమాచారం ఉంది. అయితే దీనిపై అధికారికంగా ఎలాంటి ప్రకటన వెలువడలేదు. కాగా షాడో అధికారి ముసుగులో తన బ్రాండ్ ఉత్పత్తులను కొనుగోలు చేయని చిరు వ్యాపారులను గూడెంలోని బడా వ్యాపారుల సహాయ, సహకారాలతో తనదైన రీతిలో ముప్పు తిప్పలు పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఓ వైపు సూపర్ మార్కెట్లు, మరో వైపు ఆన్లైన్ మార్కెట్ ల వైపు ప్రజలు మొగ్గు చూపుతున్న నేపథ్యంలో తమకు ఆండగ నిలవాల్సిన వాళ్లే తమను షాడో వ్యాపారి ఇబ్బంది పెడుతున్న పట్టించుకోవడం లేదని చిరు వ్యాపారులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

**అధికారుల పేరిట వసూళ్లు**
ఏ అధికారులకు ఎంత ఇవ్వాలో అంతే తీసుకుంటున్న అంటూ సదరు షాడో చేసిన, చేస్తున్న వసూళ్ల లెక్కలతో త్వరలో మరో కథనం...

# కార్మిక, రైతు హక్కులపై కేంద్రం దాడి




**కొత్తగూడెంలో కార్మిక, రైతు సంఘాల జైల్ భరో**

**కార్పొరేట్లకు దోచిపెడుతున్నారని ఆగ్రహం**

**కొత్తగూడెం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**
కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక హక్కులపై కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీవ్ర దాడికి పాల్పడుతోందని ఆరోపిస్తూ కొత్తగూడెంలో కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ రావు, రాష్ట్ర కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, ఏఐకేయూసీ రాష్ట్ర నాయకుడు కెచ్చల రంగారెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి చంద్రారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మాచారి, ఐఎన్టీయూసీ జిల్లా కార్యదర్శి జలీల్, ఏఐపీకేఎంఎస్ జిల్లా కార్యదర్శి జాటోత్ కృష్ణ తదితరులు పాల్గొని ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల సేవలో తరిస్తూ దేశ సంపదను కొద్దిమంది చేతుల్లో పెడుతోందని నాయకులు ఆరోపించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపుతో ప్రజలపై భారం పడుతోందని విమర్శించారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మచ్చ వెంకటేశ్వర్లు, నారాటి ప్రసాద్, సీతారామయ్య, గోపాలరావు, నాగభూషణం, అన్నవరపు సత్యనారాయణ, అమర్లపూడి రాము, లిక్కి బాలరాజు, కొండబోయి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నేడే పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారుల అవగాహన సదస్సు




**కొత్తగూడెం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**
భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల పీఎం విశ్వకర్మ యోజన లబ్ధిదారుల కోసం మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ ఆకుల నాగేశ్వరరావు గౌడ్ తెలిపారు. రాష్ట్ర కన్వీనర్, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌తో పాటు ఎంఎస్‌డీఈ, ఎంఎస్‌ఎంఈ అధికారులు హాజరై పథకం ప్రయోజనాలు, శిక్షణ, రిజిస్ట్రేషన్, ఆర్థిక సహాయంపై అవగాహన కల్పించనున్నారు. లబ్ధిదారులతో పాటు శిక్షణ పొందాలనుకునే విశ్వకర్మ వృత్తిదారులు సదస్సుకు హాజరై పేర్లు నమోదు చేసుకోవాలని నాగేశ్వరరావు గౌడ్ కోరారు.

# ఎల్ హెచ్ పీఎస్ జిల్లా అధ్యక్షుడిగా భూక్యా మంగీలాల్ నాయక్

**కొత్తగూడెం (తెలంగాణ వాణి)**



నంగారా భేరి లంబాడి హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పీ ఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా భూక్యా మంగీలాల్ నాయక్ నియమితులయ్యారు. సోమవారం స్థానిక జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఎల్ హెచ్ పీ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్ బాణోత్, వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డా. బెల్లయ్య నాయక్, రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబాల్ నాయక్ ఆదేశాల మేరకు ఆయనను నియమించారు. ఈ సందర్భంగా మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ లంబాడి, గిరిజన సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ, గిరిజన చట్టాల పరిరక్షణకు కృషి చేస్తామని, లంబాడిలను రాజకీయ చైతన్యం వైపు నడిపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సర్పంచ్ వీరన్న నాయక్, కొత్తగూడెం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భూక్య జనార్ధన్ నాయక్, మాజీ సర్పంచ్‌లు కున్‌సొతు రాంచందర్ నాయక్, బానోత్ గోవిందు, న్యాయవాది ధరావత్ రాధాకృష్ణ, ఎల్ హెచ్ పీ ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గూగులోతు మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సుపరిపాలన ఇందిరమ్మ రాజ్యంతోనే సాధ్యం

**డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న**



**పాల్వంచ (తెలంగాణ వాణి)**
గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ఇందిరమ్మ ప్రభుత్వంతోనే సాధ్యమని డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అన్నారు. సోమవారం పాల్వంచ మండలం నాగారం గ్రామంలో రచ్చబండ నిర్వహించారు. గ్రామస్తులు రోడ్డు, స్మశాన వాటికకు కరెంటు, ఇందిరమ్మ ఇండ్ల సమస్యలను ఆమె దృష్టికి తెచ్చారు. సమస్యలపై వెంటనే అధికారులతో మాట్లాడిన దేవి ప్రసన్న, దశలవారీగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అర్హులందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు, ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత కరెంటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భువన సుందర్ రెడ్డి, వై.శ్రీనివాస్ రెడ్డి, ఎం.పెద్దబాబు, బాలినేని నాగేశ్వరరావు, సర్పంచ్ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# కుంటుపడిన గూడెం అభివృద్ధిని గాడిలో పెట్టింది

**సిపిఐనే క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకోం**

**అర్హులైన ప్రతి పేదకూ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందించాలి**

**కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలి**

**పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తాం..నిలదీస్తాం**

**కేంద్రం తీరు మార్చుకొని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు**

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**కొత్తగూడెం పట్టణంలో ఆటా..పాటలతో సాగిన ప్రజాచైతన్య యాత్ర**

**కొత్తగూడెం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**
కుంటుపడిన కొత్తగూడెం ప్రాంత అభివృద్ధిని గాడిలో పెట్టింది ఒక్క సిపిఐ మాత్రమేనని, నియోజకవర్గ అభివృద్ధికోసం స్థానిక ఎమ్మెల్యే కూనంనేని చేస్తున్న కృషికి ప్రభుత్వం సహరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా స్పష్టం చేశారు. సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజైన సోమవారం కొత్తగూడెం పట్టణం, చుంచుపల్లి కార్మికప్రాంతాల్లో కొనసాగింది. ఆటా-పాటలతో అత్యంత ఉత్సాహంగా సాగిన ఈ యాత్రలో భాగంగా రైల్వే



స్టేషన్ సెంటర్, ఎంజి రోడ్డు, సూర్య పాలస్ రోడ్, సింగరేణి హెడ్డాఫీస్, ఎసిబి నగర్, రామవరం, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, రుద్రంపూర్, గౌతంపూర్, పెనగడప సెంటర్లలో జరిగిన సభల్లో యాత్ర రథసారథి, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా ప్రసంగించారు. ప్రభుత్వం జారీ చేసిన క్రమబద్ధీకరణ జీవో 76ను బుట్టదాఖలు చేస్తే ఊరుకునేది లేదని, పట్టాల జారీ ప్రక్రియ ఏమైందో పాలకులు సమాధానం చెప్పాలని నిలదీశారు. దశాబ్దాలుగా నివాసముంటున్న రామవరం, సింగరేణి ప్రాంత ప్రజలకు తక్షణమే పొజేషన్ సర్టిఫికెట్లు జారీ యాజమాన్యపు హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదకూ ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్లు, ఇతర సంక్షేమ పథకాలు తక్షణమే మంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులు కల్పించాలని, స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కృషితో సాగుతున్న అభివృద్ధి పనులకు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేసి సహకరించాలని కోరారు. సీఎస్ఆర్ నిధులతో సింగరేణి ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని, కార్మికులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన మాజీ కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు, సంస్థపై పరోక్షంగా అడ్డరపడిన కుటుంబాలు నివసిస్తున్న ఇండ్లను యాజమాన్యం కూల్చివేసి నిర్వాసితులను చేసే కుట్రలు చేస్తోందని, ఈ విధానం మార్చుకోవాలని హెచ్చరించారు. కేంద్రప్రభుత్వం కార్మిక, ప్రజా, రైతు, యువజన, విద్యార్థి వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని, జెన్జి ఉద్యమం ద్వారానైనా కేంద్రం వుద్ధి తెచ్చుకోవాలని, తీరు మార్చుకోని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్లకు కట్టబెడుతూ, సామాన్యులపై భారాలు మోపుతున్న పాలకుల ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తామని, రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. చైతన్య యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వరరావు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సరరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీ కుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, వీసంశెట్టి పూర్ణచంద్రరావు, వాసిరెడ్డి మురళి, ఉప్పుశెట్టి రాహుల్, కందుల భాస్కర్, జి వీరస్వామి, వాసిరెడ్డి మురళి, ఎస్ కే ఫహీం, ప్రజాసంఘాల నాయకులు భూక్యా శ్రీనివాస్, వరక అజిత్, ప్రజాప్రతినిధులు బోయిన విజయ్ కుమార్, బండి నర్సింహా, దుర్గయ్య, సుధాకర్, మునిగడప పద్మ, శంకర్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధనలక్ష్మి, యూసుఫ్, గట్టయ్య, ఖయూమ్, గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం । 11 । ఆగస్టు । 2026

## అనాథాశ్రమంలో టి.ఎల్.కె. రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**ఖమ్మం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**



ఖమ్మం పట్టణంలోని అన్నం సేవ ఫౌండేషన్ అనాథాశ్రమంలో ఎల్అండ్టీ కంపెనీ ఖమ్మం జిల్లా మేనేజర్ టి.ఎల్.కె. రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తన కుమారులు రుత్విక్ రెడ్డి, గిర్వాన్ రెడ్డి, రోహితాక్ష రెడ్డితో కలిసి ఆశ్రమంలోని అనాథలు, వృద్ధులు, వికలాంగులు, మానసిక సమస్యలతో బాధపడుతున్న వారికి పండ్లు, బిస్కెట్లు, బ్రెడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా టి.ఎల్.కె. రెడ్డి మాట్లాడుతూ.. ఆశ్రమంలోని వారితో కలిసి పుట్టిన రోజు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సుమారు 200 మందికి తన కుమారుల చేతుల మీదుగా అల్పాహార పదార్థాలు పంపిణీ చేశారు.అనంతరం ఎల్అండ్టీ కంపెనీలో పనిచేస్తున్న మిషన్ భగీరథ కార్మికులు కేక్ కట్ చేసి టి.ఎల్.కె. రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నం పౌండేషన్. చైర్మన్ అన్నం శ్రీనివాసరావు, టి ఎల్ కె రెడ్డి, కుమారులు, రుత్విక్ రెడ్డి, గిర్వాన్ రెడ్డి, రోహితాక్ష రెడ్డి, మిషన్ భగీరథ కార్మికులు, ఐ ఎన్ టి సి యూనియన్ నాయకులు. వేల్పుల అనంత రాములు, అనుబోతు బాలకృష్ణ, ఖాజాపీర్, పరస రవి, కోపూరి నాగేశ్వరరావు, ఉపేందర్, జోగారావు, తదితరులు పాల్గొన్నారు.

## జైల్ భరో కార్యక్రమంకు భారీ స్పందన

**నాయకులు అరెస్టు పోలీస్ స్టేషన్ కు తరలింపు**





**తల్లాడ, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**

మండల కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ కార్మిక సంఘాలు సంయుక్తంగా నిర్వహించిన జైల్ భరో కార్యక్రమానికి భారీ స్పందన వచ్చింది. ముందుగా సోమవారం భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి ప్రదర్శనగా చేస్తూ బస్టాండ్ ఎదుట రాస్తారోకో చేస్తూ రోడ్డు మీద బెటాయించారు, అర్ధగంటకు పైగా ట్రాఫిక్ స్తంభించింది. రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చి కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఎస్సై వెంకటకృష్ణ, పోలీసులు జైల్ భరో కార్యక్రమాన్ని అడ్డుకొని అరెస్టు చేసి నాయకులను పోలీస్ స్టేషన్ కు తరలించారు. నాయకులను అరెస్టు చేసిన సందర్భంగా అన్ని సంఘాల కార్మికులు బస్టాండ్ సెంటర్ వద్ద నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల అధ్యక్షులు శీలం సత్యనారాయణ రెడ్డి కార్యదర్శి ఐలూరి రామలింగేశ్వరావు, మాట్లాడుతూ ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద యువత చేసిన ఉద్యమానికి, గతంలో నిర్వహించిన రైతాంగ పోరాటానికి మోడీ ప్రభుత్వం దిగివచ్చిందని దేశవ్యాప్తంగా జరుగుతున్న జైల్ భరో కార్యక్రమం ద్వారా మోడీ చేస్తున్న అరాచక పరిపాలన అంతం కావాలని అన్నారు. శ్రామిక వర్గాన్ని కట్టు బానిసలుగా మార్చే లేబర్ కోడ్ లు మాకొద్దంటూ కార్మికులు, ఆర్థిక భరోసాని కల్పిస్తున్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి పొట్ట కొట్ట వద్దని వ్యవసాయ కూలీలు, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అన్నదాతలు ఇతర రంగాల కార్మికులు మరో పోరాటాన్ని నిర్వహించారు. ఇది ఈ ఒక్క రోజుతో ఆగిపోయే పోరాటం కాదని ఇది నాంది మాత్రమేనని హెచ్చరించారు.గ్రామపంచాయతీ అంగన్వాడి మధ్యాహ్నం భోజనం కార్మికులు ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర నాయకులు శీలం పకీరమ్మ, రైతు సంఘం డివిజన్ అధ్యక్షుడు నల్లమోతు మోహన్ రావు, సిఐటియు జిల్లా నాయకులు సత్తెనపల్లి నరేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పులి కృష్ణయ్య, సిఐటియు మండల నాయకులు షేక్ మస్తాన్, లింగయ్య, ఆశా వర్కర్స్ సిఐటియు నాయకులు తాళ్ళ రాణి, గుడిపల్లి కృష్ణ, దడిపల్లి నరేష్, ట్రాన్స్పోర్ట్ నాయకులు దుల్లా ప్రభాకర్, కళ్యాణం కృష్ణయ్య, మన్నేపల్లి రామారావు, చల్లా నాగేశ్వరరావు, షేక్ నమ్మేసాయ, జీవరత్నం, సురేష్ తదితరులు పాల్గొన్నారు...

## 12వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలి

**జాతీయ కార్మిక సంఘాల జేపీసీ ఆధ్వర్యంలో ధర్నా**

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**

కేంద్ర కార్మిక సంఘాలు బొగ్గు గని కార్మికుల 12వ వేతన కమిటీని ఏర్పాటు చేయాలని




దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలలో అన్ని జీఎం కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని పిలుపులో భాగంగా సోమవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ముందు సిఐటియు, ఎఐటియుసి, ఐఎన్ టియుసి, ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించడం జరిగింది. 11వ వేతన అగ్రిమెంటు జూన్ 30వ తేదీ నాటికి పూర్తయిన సందర్భంగా జులై 1 నుండి 12వ వేతన సవరణ కమిటీ నియమించి చర్చలు జరపాలని కేంద్ర కార్మిక సంఘాలు కోల్ ఇండియా యాజమాన్యాన్ని కోరారు. దీనికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్లుఅడ్డుగా ఉన్నాయి కాబట్టి ఈ కమిటీని ఏర్పాటు చేయలేమని యాజమాన్యం చెబుతుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్లను రద్దుచేసి , బొగ్గు గని కార్మికుల వేతన సవరణ చేయాలని కేంద్ర కార్మిక సంఘాలు డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ వెంకటరమణ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మంద నరసరావు , ఏఐటియుసి జె బి సి సి ఐ సభ్యులు సీతారామయ్య, ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ విజయగిరి శ్రీనివాస్, వై వి రావు, రాజారావు, కొత్తపల్లి రమేష్ బాబు లక్ష్మీనారాయణ శ్రీరామ్మూర్తి కే సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# 12వ వేతన ఒప్పందం కోసం కార్మికుల కదనభేరి

**జేపీసీ ఆధ్వర్యంలో కొత్తగూడెం జీఎం కార్యాలయం ముట్టడి**

**వేతన కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్**






**కొత్తగూడెం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**

12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేసి చర్చల ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయం ఎదుట ధర్నా, ముట్టడి నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.జూలై 1, 2026 నుంచి 12వ వేతన కాలపరిమితి ప్రారంభమైన ప్పటికీ ఇప్పటివరకు వేతన కమిటీ ఏర్పాటుపై నిర్ణయం తీసుకోకపోవడం కార్మికుల పట్ల నిర్లక్ష్యమని సంఘాల నాయకులు విమర్శించారు. కార్మికుల వేతనాలు, అలవెన్సులు, ఇతర ఆర్థిక ప్రయోజనాలపై వెంటనే చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత, సంక్షేమానికి భంగం కలిగించే విధానాలను ఐక్యంగా అడ్డుకుంటామని నాయకులు హెచ్చరించారు. వేతన కమిటీ ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అవసరమైతే సింగరేణి వ్యాప్తంగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్మికులకు సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య,కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు గట్టయ్య,రమణమూర్తి,ఉపాధ్యక్షులు కత్తర్ల రాములు,క్రిస్టోఫర్,ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్,ఎస్ నాగేశ్వరరావు, ఐ ఎన్ టీ యు సి వైస్ ప్రెసిడెంట్ రజాక్, బి.రాజేశ్వరరావు, జె.రాజేశ్వరరావు,సకినాల సమ్మయ్య, అభిషేక్, కుమారస్వామి, సి ఐ టి యు అధ్యక్షులు మంద నర్సింహారావు,విజయగిరి శ్రీనివాస్,వై.వెంకటేశ్వర్లు,రాజబాబు, రమేష్ బాబు. పెద్దఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# అంబసత్రం రైతులకు పట్టాలు ఇవ్వాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా**

**లక్ష్మీదేవిపల్లిలో సిపిఐ జనచైతన్య యాత్ర**

**కార్పొరేట్లకు కొమ్ముకాసే బీజేపీపై ఆగ్రహం**





**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**

అంబసత్రం భూములను దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న పేద రైతులకు హక్కు పత్రాలు ఇవ్వకుండా గోసపెట్టడం తగదని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా అన్నారు. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు జిల్లా కౌన్సిల్ చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర ఐదో రోజు సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలంలో సాగింది. సీతారాంపురం, లాలూతండా, కోరుకొండ, హేమచంద్రాపురం గ్రామాల మీదుగా సాగిన యాత్రకు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభల్లో ఆయన మాట్లాడుతూ మండలంలోని 264 సర్వే నంబర్లోని 5 వేల ఎకరాల అంబసత్రం భూములను గిరిజన, గిరిజనేతర పేదలు సాగు చేస్తున్నారని తెలిపారు. రికార్డుల్లో అనుభవదారులుగా ఉన్నా చట్టబద్ధ హక్కులు లేవనే సాకుతో ప్రభుత్వం రైతు భరోసా నిలిపివేసిందని, బ్యాంకులు పంట రుణాలు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారని పేర్కొన్నారు. పోడు, అంబసత్రం సాగుదారులకు వెంటనే పట్టాలు ఇవ్వాలని, నిర్మితమవుతున్న సీతారామ ఎత్తిపోతల జలాలను మండల రైతాంగానికి అందించాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతోందని, నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై భారం మోపుతోందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే బీజేపీ వైఖరి మారేవరకు రాజీలేని పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరి వెంకటేశ్వర్లు, మేయర్ మూడ్ గణేష్, జిల్లా నాయకులు సరెడ్డి పుల్లారెడ్డి, మున్నా లక్ష్మీకుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా జైల్‌భరో

**- పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్మికులు, నాయకుల అరెస్టు**






**ఎర్రుపాలెం, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**

కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జైల్‌భరో కార్యక్రమం ఎర్రుపాలెంలో విజయవంతమైంది. మండల కేంద్రంలోని రింగ్ సెంటర్ వద్ద గ్రామపంచాయతీ, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని పలువురు నాయకులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. దీంతో కార్మికులు రింగ్ సెంటర్ నుంచి పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి అక్కడ బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకరరావు మాట్లాడుతూ.. కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు, వ్యవసాయ కూలీలు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన, గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తగిన వేతనాలు, అన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. జైల్‌భరో పోరాటం ఒక్కరోజుకే పరిమితం కాదని, సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కో కన్వీనర్ దూదిగం బసవయ్య,రైతు సంఘం మండల అధ్యక్షుడు కన్నేబోయిన శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు గామాస్ జోగయ్య,నాగులవంచ వెంకట రామయ్య,గ్రామ పంచాయతీ కార్మికుల మండల అధ్యక్ష కార్యదర్శులు గంతాల నాగేశ్వరావు నరేంద్ర,అంగన్వాడీ మండల అధ్యక్ష కార్యదర్శులు కోమ్మినేని మాధవి,కృష్ణకుమారి,నాయకులు ఆశల మండల అధ్యక్ష కార్యదర్శులు నడ్రు సుధారాణి, ఏసుమణీ, షేక్ లాల,అంగోతు వెంకటేశ్వర్లు కూడల్లి నాగేశ్వరావు, చిత్తరు కిషోర్,బేతు శ్రీను,శీలం వెంకటేశ్వరరావు, దివ్వెల వీరాంజనేయులు పొట్టేటి వెంకటనారాయణ రెడ్డి,నక్క పుల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా జైలు బరో సిపిఎం నాయకులు అరెస్ట్



**ఖమ్మం, మధిర ఆగస్టు:10 (తెలంగాణ వాణి):**

మధిర పట్టణంలో ఈరోజు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం మరియు రైతు సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన జైలు బరో కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మరియు నాయకులు శీలం నరసింహారావు మందా సైదులు పాపినేని రామ నరసయ్య పడకంటి మురళి మరియు ఇతర నాయకులు పాల్గొని అరెస్టు కావడం జరిగింది. మొదట సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం నాయకులు స్థానిక ఎండిఓ కార్యాలయం ఎదుట సమావేశం నిర్వహించి పెద్ద సంఖ్యలో హమాలి వర్కర్లు ఆశ వర్కర్లు మధ్యాహ్న భోజన వర్కర్లు అంగన్వాడి టీచర్ మరియు వర్కర్లు ఆర్డబ్ల్యూఎస్ వర్కర్లు ఇంకా ఇతర స్కీం వర్కర్లు,వ్యవసాయ కార్మికులు రైతులు పాల్గొని తమ డిమాండ్ల సాధన కోసం నినాదాలు చేశారు అనంతరం భగత్ సింగ్ విగ్రహం వద్ద బ్రిడ్జి నుండి రాకపోకలను రాస్తారోకో నిర్వహించి అడ్డుకున్నారు.ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక రైతు వ్యతిరేక వ్యవసాయ కార్మికులకు వ్యతిరేక చట్టాలను చేస్తూ సాధారణ ప్రజలను మరింత పేదలుగా మార్చే కుట్ర చేస్తుందని వారి హక్కులను కాల రాస్తుందని దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా ఈరోజు ప్రజాసంఘాలుదేశవ్యాప్తంగా ఈరోజు ప్రజా సంఘాలు ఇచ్చినపిలుపులోభాగంగా పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. పోలీసుల అరె స్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని తెలియజేశారు.ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసిం హారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంద సైదులు వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి పాపినేని రామ నరసయ్య సిఐటియు పట్టణ కన్వీనర్ పడకంటి మురళి రైతు సంఘం మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు అంగడాల అమరయ్య షేక్ ఉద్దండు సాహెబ్ నాయకులు తేలపోలు రాధాకృష్ణ ఓట్ల శంకర్రావులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు.వివిధ ప్రజాసంఘాల నాయకులను కార్యకర్తలను ఈ సందర్భంగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు..



## మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాస్తారోకో

**కార్మిక, కర్షక ఐక్యతతో పోరాడుదాం: రేపాకుల శ్రీనివాస్**




**టేకులపల్లి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి):**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్‌లో సీఐటీయూ, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం భారీ రాస్తారోకో నిర్వహించారు. జైల్‌భరో కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఈ ఆందోళనలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆశా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ.. కార్పొరేట్ సంస్థలకు దేశ సంపదను దోచిపెట్టే విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మిక, కర్షక ఐక్యతతో కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బలోపేతం చేయాలని, రైతులు పండించిన పంటలకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర కల్పించాలని కోరారు. నూతన విత్తన, విద్యుత్ చట్టాలను రద్దు చేయడంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతులకు సంబంధించిన వాణిజ్య ఒప్పందాలను పునఃపరిశీలించాలని డిమాండ్ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా జైల్‌భరో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని శ్రీనివాస్ స్పష్టం చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ కుంజ హైమావతి అధ్యక్షతన జరిగిన సభలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఈసం నరసింహారావు, కార్యదర్శి కడుదుల వీరన్న, రైతు సంఘం మండల కార్యదర్శి పూనెం స్వామి, ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి కుంజ రమేష్, పూనెం చంద్రశేఖర్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పూనెం శిరోమణి, బి.లక్ష్మి, జి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్ల మృతికి నివాళులర్పించిన దైద

**నకిరేకల్ : ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**



నకిరేకల్ పరిధిలోని ఇప్పలగూడెం గ్రామ సర్పంచ్ వంటల చేతన్ తండ్ర , పాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు అయినా వంటల వెంకటేశ్వర్లు మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ హాజరై మృతదేహానికి పూలమాలవేసి , నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గార్లపాటి రవీందర్ రెడ్డి , చింత పున్నమయ్య , రామలింగం , శీను , బిక్షం , నాగయ్య , ఉపేందర్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించడం జరిగింది.

RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
మంగళవారం । 11 । ఆగస్టు । 2026

# పార్టీలు ఏవైనా సరే పథకాలు మాత్రం మావే

### జూలూరుపాడు మండలంలో

### కొందరు రాజకీయ నాయకుల తీరుపై ప్రజలు విమర్శలు



**జూలూరుపాడు: ఆగస్టు 10 ( తెలంగాణ వాణి ):**
జూలూరుపాడు మండలంలో కొందరు రాజకీయ నాయకుల వ్యవహారశైలిపై స్థానికంగా తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారంలో ఉన్న పార్టీ ఏదైనా సరే.. ఆ పార్టీ వైపు అడుగులు వేయడం, ప్రభుత్వ పథకాలను తమ అనుచరులకు అందేలా చూసుకోవడం, ఎన్నికల సమయం వచ్చేసరికి మరో పార్టీకి మారడం కొందరికి పరిపాటిగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి.ఎన్నికలు సమీపించిన ప్రతిసారీ పార్టీలు మారుతూ రాజకీయ ప్రయోజనాలు పొందుతున్నారని, అధికారంలో ఉన్న పార్టీతో సన్నిహితంగా ఉంటూ ప్రభుత్వ పథకాలు, ఇతర ప్రయోజనాలను తమ కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అనుచరులకు అందేలా చేసుకుంటున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ముఖ్యంగా తమ వెంట ఏళ్ల తరబడి నడిచిన సాధారణ కార్యకర్తలను పట్టించుకోకుండా, తమ ఇంట్లోని వ్యక్తులకు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ప్రభుత్వ పథకాలు అందేలా ప్రయత్నిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి."పార్టీ ఏదైనా కావచ్చు.. అధికారంలో ఉన్న పార్టీ వైపు వెళ్లి పథకాలు మాత్రం మా వాళ్లకు రావాల్సిందే" అన్నట్టుగా కొందరి రాజకీయ వ్యవహారశైలి మారిపోయిందని స్థానికులు చర్చించుకుంటున్నారు.రాజకీయ పార్టీలు మారడం వ్యక్తిగత నిర్ణయం కావచ్చని, అయితే ప్రజల కోసం ఉద్దేశించిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా చూడాల్సిన బాధ్యత నాయకులపై ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.ప్రజా సేవ పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందడం కాకుండా, నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాలు అందేలా నాయకులు, అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# 12వ వేతన కమిటీ ఏర్పాటు చేయాలి



### సింగరేణి కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్ ముందు జేపీసీ ధర్నా

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 10 (తెలంగాణ వాణి)**
12వ వేతన కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయం ముందు జేపీసీ ఆధ్వర్యంలో జాతీయ సంఘాల నాయకులు ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిఐటీయూ నాయకులు మంద నరసింహారావు నేతృత్వంలో జరిగిన ఈ ధర్నాలో పీ వి కే ఇంక్లైన్, వీకే కోల్ మైన్స్, ఆర్ సీ హెచ్ పి, వర్క్ షాప్, ఎస్ ఎన్ పీ ఎస్ , స్టోర్స్, మైన్స్ రెస్క్యూ, జీవిటీసి, సివిల్, డిస్పెన్సరీ తదితర డిపార్ట్మెంట్ల ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, బొగ్గు బ్లాక్ లను వేలం లేకుండా సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లి–, కోయగూడెం ఓ సీ– బ్లాక్ లను సింగరేణికి ఇవ్వాలని కోరారు. సంస్థ పరిరక్షణకు అందరూ కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు.అనంతరం జేపీసీ నాయకులు కొత్తగూడెం ఏరియా జి.ఎం సిహెచ్ వెంకటరమణకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు బుటిక రాజేశ్వరావు, సకినాల సమ్మయ్య, ఎం కొమరయ్య, పోశం శ్రీనివాస్ తదితరులు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.